## ఆర్డీఎస్‌కు 290 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అయిజ, అక్టోబర్ 6: కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో స్వల్పంగా వస్తోంది. శుక్రవారం ఇన్‌ఫ్లో 290 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 318 క్యూసెక్కులు నమోదైంది. ఎగువ నుంచి వచ్చే వరద ఆనకట్టపై నుంచి దిగువన ఉన్న సుంకేసుల బ్యారేజీకి చేరుతోంది. ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 359 క్యూసెక్కుల నీరు చేరుతున్నట్లు కర్ణాటక ఆర్డీఎస్ డీఈ శాంతరాజు తెలిపారు. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8 అడుగుల మేర నీటిమట్టం ఉన్నట్లు పేర్కొన్నారు. కర్ణాటకలోని టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఇన్‌ఫ్లో 3,860 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 9,572 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 52.740 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 1633 అడుగుల గరిష్ఠ నీటి మట్టానికి గాను, ప్రస్తుతం 1616.77 అడుగుల నీటి మట్టం ఉన్నట్లు టీబీ డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

## పూడూరులో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

గద్వాల రూరల్, అక్టోబర్ 6: సీఎం కేసీఆర్ పాలన, దేశానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పూడూరులో ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇచ్చే మోసపూరిత హామీలను నమ్మవదని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి మళ్లీ అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్,ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సంజీవులు, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేశ్‌నాయుడు, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, సర్పంచ్ శశికళ, బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ శంకర్‌గౌడ్, చెన్నయ్య, రవికుమార్ ఉన్నారు.

## ఎల్‌వోసీ చెక్కు అందజేత

గద్వాల అర్బన్ అక్టోబర్ 6: కేటీదొడ్డి మండలం ఉమిత్యాల గ్రామానికి చెందిన మణెమ్మకు మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధి నుంచి రూ.లక్ష ఎల్‌వోసీ లెటర్, చెక్కు మంజూరైంది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఉరుకుందు, నాయకులు హన్మంత్, సక్రునాయక్, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, చక్రధర్ రావు, శేఖర్ తదితరులు ఉన్నారు.

## మల్లాపురంతండాలో వైద్యశిబిరం

కేటీదొడ్డి/గట్టు, అక్టోబర్ 6: కేటీదొడ్డి మండలంలోని మల్లాపురంతండాలో వైద్యశిబిరం కొనసాగుతోంది. గ్రామంలో జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యసిబ్బంది రోగులకు పరీక్షించారు. పలువురి రోగుల నుంచి రక్తనమూనాలు స్వీకరించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. పలు వ్యాధుల గురించి వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సుమతిరెడ్డి, సీహెచ్ఓ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్న చైర్మన్ దేవన్న

అయిజ, అక్టోబర్ 6 ః పట్టణంలోని క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను మున్సిపల్ చైర్మన్ దేవన్న శుక్రవారం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన క్రికెట్, వాలీబాల్, డిస్కస్ త్రో, టెన్నికాయిట్ కిట్లను చైర్మన్ అందజేశారు. అంతకుముందు మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ నర్సయ్య, ఏఈ గోపాల్, మేనేజర్ రాజేశ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆటోస్టాండ్ ఏర్పాటు చేయాలని వినతి

వడ్డేపల్లి, అక్టోబర్ 6 : మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్‌లో ఆటోస్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్నామని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆటో ఓనర్లు, డ్రైవర్లు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కరుణకు వినతిపత్రం సమర్పించారు. రోడ్డు వెడల్పు కార్యక్రమం జరుగుతున్నందున ఎక్కడా ఆటో నిలపడానికి స్థలం లేకుండా పోయిందని, కొత్త బస్టాండ్ వద్ద స్థలం వున్నదని ఆస్థలాన్ని ఆటోస్టాండ్‌కు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉస్సేన్, ఖలీల్, పరమేశ్, లక్ష్మీకాంత్, ఖాజా, రాజకేశవులు, అక్బర్, శాంతిరాజు, రాజు పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో ఉపాధిహామీ ప్రజావేదిక

వడ్డేపల్లి, అక్టోబర్ 6 : శాంతినగర్‌లో శుక్రవారం ఎంపీపీ రజితమ్మ, ఎంపీడీఓ రవీంద్ర ఆధ్వర్యంలో ఉపాధిహామీ 13వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. రిటర్నింగ్ ఆఫీసర్‌గా అదనపు డీఆర్‌డీవో నాగేంద్రం హాజరయ్యారు. 1-6-2021 నుంచి 31-3-2023 వరకు మండలంలో చేపట్టిన ఉపాధి పనులపై గత నెల 25నుంచి ఈనెల 5వ తేదీ వరకు సామాజిక తనిఖీ చేశారు. రూ.5,909లు రికవరీ చేయాలని వెల్లడించారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఏపీఓ విజయలలిత, టీఏలు రాఘవేంధర్, మహేశ్వర్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆకలి చదువులు దూరం

- పోషకాహార లోపం నివారించడానికే సీఎం అల్పాహార పథకం
- గద్వాల మండలం వీరాపురంలో ప్రారంభించిన కలెక్టర్ క్రాంతి



గద్వాల మండలం వీరాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి టిఫిన్ తింటున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల రూరల్, అక్టోబర్ 6: విద్యార్థులలో పోషకాహార లోపాన్ని నివారించడానికి అల్పాహార పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు డ్రాపౌట్లను తగ్గించి హాజరుశాతాన్ని పెంచి పిల్లలకు చదువుపై ఆసక్తి పెంచడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వీరాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌తో పాటు సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం పిల్లలతో పాటే టిఫిన్ ఆరగించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు ఎవరూ ఆకలితో ఉండకూడదని సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి మూడో శనివారం తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీఈవో సిరాజుద్దీన్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సరోజమ్మ, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, ఎంపీడీవో చెన్నయ్య, ఎంఈవో సురేశ్, సర్పంచ్ స్వప్న, హెచ్‌ఎం శాంతన్న, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల కోసం పుట్టిన నేత కేసీఆర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరు, అక్టోబర్ 6: పేదల సంక్షేమం కోసం పుట్టిన నేతగా కేసీఆర్‌ను అభివర్ణించడంలో అతిశయోక్తి లేదని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదిక భవన్‌లో సర్పంచ్ పద్మమ్మ అధ్యక్షతన కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, యువతకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలో సాగును సంబురం చేసిందని, నాలుగేండ్లలో అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరాన్ని పూర్తి చేశాడన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల మన కళ్లముందే నిర్మించి పూర్తి చేశాడన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి మనకు కావాలంటే, మన గద్వాల అభివృద్ధి చెందాలంటే మనమంతా కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. జెడ్పీటీసీ పద్మ మాట్లాడుతూ 2014లోనే కాంగ్రెస్‌ను ప్రజలు తరిమికొట్టారని అన్నారు. వైస్‌ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాలకు రావాల్సిన వాటాను పంచని కేంద్రం, మత చిచ్చు రేపుతున్న బీజేపీకి ఓటు దెబ్బ చూపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శివలీల, దౌలన్న, రాష్ట్ర వినియోగదారుల చైర్మన్ గట్టు తిమ్మప్ప, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రామన్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## సబ్బండవర్గాలకుసము చితస్థానం



కమ్యూనిటీ హాల్ పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

అయిజ, అక్టోబర్ 6 ః రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు సీఎం కేసీఆర్ సముచిత స్థానం కల్పిస్తున్నారని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శుక్రవారం పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయం సమీపంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న వాల్మీకి బోయ, వడ్డెర, యాదవ సంఘాల కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అన్ని కులాలకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ పట్ల ప్రతి ఒక్కరు కృతజ్ఞతాభావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వాల్మీకి, వడ్డెర, యాదవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలవాలి



ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించిన కలెక్టర్ క్రాంతి

గద్వాల అర్బన్, అక్టోబర్ 6: ప్రభుత్వం అందించిన స్టడీ సర్కిల్ మెటీరియల్‌తో పోలీస్ ఉద్యోగాలు సాధించి, ఇతరులకు ఆదర్శంగా నిలిచారని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఇటీవల పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన 21 మందిని ఆమె అభినందించారు. శాలువాలతో సన్మానించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ స్టడీ సర్కిల్లో 47మంది శిక్షణ పొందగా అందులో 21 మంది పోలీసు ఉద్యోగాలు సాధించడం సంతోకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్వేత ప్రియదర్శిని, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.


NAMASTHE TELANGANA CLASSIFIEDS

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, R. RADHIKA, R/o 8-24, Mekalasompalli Village, Maldakal Mandal, Jogulamba Gadwal Dist., (T.S.) I have Changed my Name as S.PAVANI.

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-310380-All

**PLOT FOR SALE**

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

**WANTED**

★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.

NT-310345

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794